ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 17.10.2024 సమయం 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. అంతర్జాతీయ అభిధమ్మ దివస్‌ను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ రోజు న్యూఢిల్లీలో ప్రారంభిస్తారు.
2. మూడు ఆఫ్రికన్ దేశాల పర్యటనలో భాగంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మౌరిటానియన్ అధ్యక్షుడు మహ్మద్ ఔల్ద్ ఘజౌనితో ద్వైపాక్షిక సమావేశాన్ని నిర్వహించారు.
3. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈరోజు నుంచి మెక్సికోలో పర్యటిస్తున్నారు.
4. భారత్-న్యూజిలాండ్ జట్ల మధ్య జరుగుతున్న తొలి టెస్టు రెండో రోజు ఆట బెంగళూరులో కాసేపట్లో ప్రారంభమవుతుంది.

---------------

**PM ABHIDHAMMA DIVAS**

ఈరోజు న్యూఢిల్లీలో అంతర్జాతీయ అభిధమ్మ దివస్‌ను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రారంభిస్తారు. బౌద్ధ సమాఖ్య, సాంస్కృతిక మంత్రిత్వ శాఖతో కలిసి ఈ అభిధమ్మ దివస్ నిర్వహిస్తోంది. అభిధమ్మ దివస్, పాళీ భాష ప్రాముఖ్యత, బుద్ధ ధర్మం గొప్ప వారసత్వాన్ని పరిరక్షించడానికి, ప్రోత్సహించడానికి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈ కార్యక్రమంలో వివరిస్తారు.

సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ ప్రత్యేక ప్రసంగం చేస్తారు. పార్లమెంటరీ వ్యవహారాలు, మైనారిటీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు హాజరవుతారు. అభిధమ్మంపై బుద్ధుని బోధనలు వాస్తవానికి పాళీ భాషలో అందుబాటులో ఉన్నందున పాలీని నాలుగు ఇతర భాషలతో పాటు శాస్త్రీయ భాషగా గుర్తించడం ఈ సంవత్సరం అభిధమ్మ దివస్ వేడుకల ప్రాముఖ్యతను పెంచుతుంది.

**NSD**

----------------------------

**PRESIDENT VISIT**

మూడు ఆఫ్రికన్ దేశాల పర్యటనలో భాగంగా రాష్ట్రపతి  ద్రౌపది ముర్ము ఈరోజు నుండి ఈ నెల 19 వరకు 3 రోజుల మలావిలో పర్యటిస్తారు. మలావి నాయకత్వంతో ద్వైపాక్షిక సమావేశాలతో పాటు అక్కడి ప్రవాస భారతీయులను కలుస్తారు. నిన్న మౌరిటానియన్ అధ్యక్షుడు మహ్మద్ ఔల్ద్ ఘజౌనితో ద్వైపాక్షిక సమావేశాన్ని నిర్వహించారు. మౌరిటానియా మంత్రులతో ప్రతినిధి స్థాయి చర్చల్లో ముర్ము పాల్గొన్నారు. ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేసేందుకు ఇరు దేశాల మధ్య నాలుగు అవగాహన ఒప్పందాలు కుదిరాయి.

**NSD**

--------------------------------

**VP- MEGHALAYA VISIT**

అస్సాం మేఘాలయలో రెండు రోజుల పర్యటనలో భాగంగా నిన్న షిల్లాంగ్‌లో మేఘాలయ స్కిల్ అండ్ ఇన్నోవేషన్ హబ్‌కు ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఉప రాష్ట్రపతి మాట్లాడుతూ గ్రామాలు ,

సెమీ అర్బన్ ప్రాంతాలు నైపుణ్యాభివృద్ధికి కేంద్రాలుగా మారాలన్నారు. దేశ ఐక్యత, ఆర్థిక పురోగతి, సాంస్కృతిక పురోగమనంలో ఈశాన్య ప్రాంతాల పాత్రను ప్రముఖంగా ప్రస్తావించారు. లుక్ ఈస్ట్, యాక్ట్ ఈస్ట్ విధానాలతో కమ్యూనికేషన్, కనెక్టివీటి, విమానాశ్రయ రంగాలు ఈ ప్రాంతంలో అభివృద్ధి సాధించాయని ధన్ కర్ ప్రశంసించారు.

**NSD**

-------------------

**FM- VISIT**:

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మెక్సికో, అమెరికా దేశాల్లో పర్యటిస్తున్నారు. ఈరోజు నుంచి ఈనెల 20వ తేదీ వరకు మెక్సికో పర్యటనలో భాగంగా ఆర్థిక మంత్రి మెక్సికో సిలికాన్ వాలీ నగరంలో సాంకేతిక నాయకుల రౌండ్ టేబుల్ సమావేశానికి అధ్యక్షత వహిస్తారు. మెక్సికో ఆర్థిక మంత్రి తో ద్వైపాక్షిక సమావేశాలు జరుపుతారు. మెక్సికన్ పార్లమెంట్ సభ్యులను ఉద్దేశించి పార్లమెంటరీ సహకారాన్ని మరింతగా పటిష్టపరిచే విషయం చర్చిస్తారు. మెక్సికో సిటీలో భారత్, మెక్సికో వాణిజ్య పెట్టుబడి శిఖరాగ్ర సదస్సును ఉద్దేశించి ముఖ్య ఉపన్యాసం చేస్తారు. భారతీయ సంతతికి చెందిన వారితో మంత్రి సమావేశం అవుతారు. తన పర్యటన రెండో భాగంలో ఆర్థిక మంత్రి ఈనెల 20వ తేదీ నుంచి 26వ తేదీ వరకు అమెరికాలో పర్యటిస్తారు. అంతర్జాతీయ ద్రవ్యనిధి ప్రపంచ బ్యాంకు వార్షిక సమావేశాలకు హాజరు కావడంతో పాటు నాలుగవ జి 20 ఆర్థిక మంత్రులు, కేంద్ర బ్యాంకుల గవర్నర్ల సమావేశాలకు నిర్మల సీతారామన్ హాజరవుతారు.

**NSD**

-------------------------

## NDA CMs CONCLAVE

ఈరోజు హర్యానాలోని చండీగఢ్‌లో ప్రధానమంత్రి  నరేంద్ర మోడీ అధ్యక్షతన ఎన్‌డిఎ ముఖ్యమంత్రులు, ఉప ముఖ్యమంత్రులు  సదస్సు జరుగనుంది.  ఈ స మావేశానికి బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, హోంమంత్రి అమిత్ షా హాజరుకానున్నారు. కొత్తగా ఎన్నికైన హర్యానా ముఖ్యమంత్రి నయాబ్ సింగ్ సైనీ ప్రమాణ స్వీకారోత్సవం ముగిశాక ఈ సమావేశం ప్రారంభమవుతుంది. ఈ సదస్సులో జాతీయ అభివృద్ధి,  సంవిధాన్ కా అమృత్ మహోత్సవ్ వంటి అంశాలపై చర్చిస్తారు. బీజేపీకి ప్రస్తుతం 13 మంది ముఖ్యమంత్రులు, 16 మంది ఉప ముఖ్యమంత్రులు ఉండగా, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, బీహార్, సిక్కిం, నాగాలాండ్, మేఘాలయ రాష్ట్రాల ముఖ్యమంత్రులు NDA మిత్రపక్షాలకు చెందినవారే.

**NSD**

-----------------------

## JAISHANKAR SCO TAKEAWAYS

ఇస్లామాబాద్‌లో నిన్న జరిగిన షాంఘై సహకార సంఘం SCO - అగ్రనేతల మండలి సమావేశం ఫలవంతంగా జరిగిందని విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్ జైశంకర్ అన్నారు. ఈ సందర్భంగా ఎనిమిది పత్రాలపై సంతకాలు చేసినట్లు మంత్రి తెలిపారు. SCO చర్చలకు భారతదేశం సానుకూల, నిర్మాణాత్మక సహకారం అందించిందని జై శంకర్ వివరించారు. ఒక భూమి, ఒక కుటుంబం, ఒక భవిష్యత్తు అనే ఆలోచనపై సంభాషణను అభివృద్ధి చేయడంతో సహా - DPI, డిజిటల్ - SCO

సహకార కార్యక్రమంలో ఉన్నాయని చెప్పారు.

**NSD**

-----------------

**REV CABINET-DECISIONS**

2025-26 మార్కెటింగ్ సీజన్ లో రబీ పంటల కనీస మద్దతు ధరలను పెంచాలని - కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన కేంద్ర మంత్రి మండలి న్యూఢిల్లీలో సమావేశమై తీసుకున్న నిర్ణయాలను సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ విలేకరులకు తెలియజేస్తూ ఆవాలు కనీస మద్దతు ధర క్వింటాల్ కు 3 వందల రూపాయలు పెంచగా, మసూర్ దాల్ కు 275 రూపాయలు, శనగకు 210 రూపాయలు, గోధుమలు 150 రూపాయల చొప్పున కనీస మద్దతు ధర పెంచినట్లు తెలియజేశారు. ఉత్తరప్రదేశ్‌లోని గంగా నదిపై కొత్త రైలు-రోడ్డు వంతెనతో సహా వారణాసి-పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ బహుళ-ట్రాకింగ్ ప్రాజెక్టు నిర్మాణానికి ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్ట్ - కనెక్టివిటీని సులభతరం చేస్తుంది. ప్రాజెక్టు వ్యయం 2 వేల 642 కోట్ల రూపాయలని, నాలుగేళ్లలో పూర్తి చేస్తామని మంత్రి తెలిపారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పింఛన్ దార్లకు చెల్లించే కరువు భత్యం డి.ఎ.ను 3 శాతం పెంచాలని కేంద్ర మంత్రి మండలి నిర్ణయించింది. ఈ నిర్ణయం వల్ల 49 లక్షల మందికి పైగా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, 64 లక్షల మందికి పైగా పింఛన్ దార్లు ప్రయోజనం పొందుతారని అశ్వినీ వైష్ణవ్ తెలిపారు.

**NSD**

---------------------------

**NITI AAYOG-SEMINAR**

ఈ రోజు నుంచి రెండు రోజుల పాటు అంతర్జాతీయ మిథనాల్ సెమినార్ ఎక్స్ పో 2024ను నీతి ఆయోగ్ న్యూ ఢిల్లీలో నిర్వహిస్తుంది. అమెరికాకు చెందిన మిథనాల్ ఇన్‌స్టిట్యూట్ సహకారంతో ఈ కార్యక్రమం జరగుతుంది. ప్రపంచంలోని మిథనాల్ ఉత్పత్తి, అనుబంధ సాంకేతిక పరిణామాలకు సంబంధించిన ప్రాజెక్ట్ లు, ఉత్పత్తులు, పరిశోధన, అభివృద్ధి కార్యక్రమాల పురోగతిపై ప్రధానంగా చర్చిస్తుంది. ప్రపంచ శక్తి పరివర్తనలో మిథనాల్ పాత్ర, గ్రీన్ షిప్పింగ్‌లో మిథనాల్ తక్కువ-కార్బన్ ఇంధనంగా పెరగడం సెమినార్ ముఖ్య ఉద్దేశం. నీతి ఆయోగ్ సభ్యుడు, డాక్టర్ VK సరస్వత్ మాట్లాడుతూ, జీవపదార్థం, బొగ్గు పునరుత్పాదక వంటి వనరులతో మిథనాల్ ఉత్పత్తి చేయవచ్చన్నారు. శిలాజ ఇంధనం కంటే ఇది పరిశుభ్రమైన ఇంధనం అని ధర కూడా తక్కువని సరస్వత్ చెప్పారు. భారతదేశ స్వచ్ఛ ఇంధన పరివర్తనలో ఇది కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు.

**NSD**

--------------------

## VALMIKI JAYANTI

ఈరోజు దేశంలోని వివిధ ప్రాంతాల్లో వాల్మీకి జయంతి వేడుకలు ఘనంగా జరుపుకుంటున్నారు. రామాయణ రచయిత మహర్షి వాల్మీకిని ఆది కవి సంస్కృత భాష మొదటి కవిగా గౌరవిస్తారు. వాల్మీకి శాఖ సభ్యులు వాల్మీకిని దేవుని దూతగా గౌరవిస్తారు పర్గత్ దివస్‌ను గొప్ప భక్తితో జరుపుకుంటారు.

**NSD**

-------------------

**PM MEMBERSHIP:**

బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా సమక్షంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు క్రియాశీల సభ్యత్వ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఒక పార్టీ కార్యకర్తగా ప్రారంభించి, క్రియాశీల సభ్యునిగా మారడం గర్వంగా ఉందని సామాజిక మాధ్యమంలో ప్రధానమంత్రి తెలిపారు. క్రియాశీల సభ్యునిగా ఉండాలంటే, ఒక కార్యకర్త ఒకే బూత్‌లో లేదా శాసనసభ స్థానంలో 50 మంది సభ్యులను నమోదు చేసుకోవాలని నరేంద్రమోదీ పేర్కొన్నారు.

**NSD**

-----------------------

**HIGH COURT:**

తెలంగాణలో కొందరు ఐఏఎస్ అధికారుల పోస్టింగ్ విషయంలో కేంద్ర సిబ్బంది, శిక్షణా శాఖ జారీ చేసిన ఉత్తర్వుల్లో జోక్యం చేసుకోజాలమని హైకోర్ట్ స్పష్టం చేసింది. ఆంధ్ర క్యాడర్ కు చెందిన ఐఏఎస్ అధికారులు క్యాట్ తీర్పుకు వ్యతిరేకంగా హైకోర్టులో దాఖలు చేసిన పిటిషన్ పై ధర్మాసనం ఈ మేరకు ఉత్తర్వు చేస్తూ తక్షణమే తమ విధుల్లో చేరాలని వారిని ఆదేశించింది.

**DESK**

----------------------

## ADD HARYANA-SWEARING-IN

హర్యానా ముఖ్యమంత్రిగా బీజేపీ సీనియర్ నేత నయాబ్ సింగ్ వరుసగా రెండోసారి ఈరోజు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. పంచకులలోని షాలిమార్ మైదానంలో జరిగే ప్రమాణస్వీకార కార్యక్రమనికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హాజరుకానున్నారు. బిజెపి శాసనసభా పక్ష నేతగా ఎన్నికైన సింగ్ నిన్న గవర్నర్

బండారు దత్తాత్రేయను కలిశారు . ప్రమాణ స్వీకారోత్సవానికి కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు.

**NSD**

--------------------

## MAHA-EVM-VVPAT

మహారాష్ట్రలోని అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికలకు ఈవీఎం-వీవీప్యాట్ యంత్రాలను ఉపయోగిస్తున్నామని భారత ఎన్నికల సంఘం తెలిపింది. రాష్ట్రవ్యాప్తంగా 2,26,624 బ్యాలెట్ యూనిట్లు, 1,26,911 కంట్రోల్ యూనిట్లు, 1,37,118 వివి ఫ్యాట్లు సిద్ధం చేశామని అన్ని యంత్రాల మొదటి స్థాయి తనిఖీ పూర్తయిందని ఈసీ తెలిపింది. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ వ్యవధిలో ఎన్నికల ఖర్చులను పర్యవేక్షించేందుకు రాష్ట్ర, జిల్లా స్థాయిలలో కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేసినట్లు ECI పేర్కొంది.

**NSD**

-------------------

## CRICKET IND NZ TEST

క్రికెట్ టెస్ట్ సిరిస్ లో భాగంగా భారత్-న్యూజిలాండ్ జట్ల మధ్య జరుగుతున్న తొలి టెస్టు రెండోరోజు బెంగళూరులోని ఎం. చిన్నస్వామి స్టేడియంలో ఈ ఉదయం 9.15 నిమిషాలకు ప్రారంభమవుతుంది. వర్షం కారణంగా నిన్న తొలిరోజు మ్యాచ్ రద్దయ్యింది. బంగ్లాదేశ్‌పై 2-0తో విజయం సాధించి భారత్ సిరీస్‌లోకి ప్రవేశించగా, శ్రీలంకపై న్యూజిలాండ్ 0-2 తేడాతో ఓటమి పాలైంది. ప్రస్తుతం వరల్డ్ టెస్ట్

ఛాంపియన్‌షిప్ పట్టికలో భారత్ అగ్రస్థానంలో ఉండగా, న్యూజిలాండ్ ఆరో స్థానంలో ఉంది.

**NSD**

------------------------

**SHUKLA MP-I**
**17.10.2024**
**NITI AAYOG-SEMINAR**

NITI Aayog will organise a two-day international methanol seminar and expo 2024 in New Delhi from today. The event will be held in collaboration with the methanol institute of the United States. This event will highlight the progress of projects, products, and Research and Development initiatives related to Methanol production, application, and allied technological developments in the world. The key focus of the seminar will be to highlight the role of Methanol in the world energy transition and the rise of Methanol as a low-carbon fuel in green shipping. In a curtain raiser press conference in New Delhi, a Member of NITI Aayog, Dr VK Saraswat said that methanol is a versatile fuel that can be produced from a wide range of domestic feedstocks, including biomass, coal, and renewable sources. He said that it is one of the cleanest fuel and cheaper than fossil fuel. He said it will play a crucial role in India’s clean energy transition.

**CB/SAKLEN/0452**

**SHUKLA MP-II**
**17.10.2024**
**CRICKET IND NZ TEST**

In Cricket, Day 2 of the first Test between India and New Zealand will begin after the opening day was washed out due to rain. The match is being played at M. Chinnaswamy Stadium in Bengaluru, with an early toss and start of play expected on Day 2.

India enter the series after a 2-0 victory over Bangladesh, while New Zealand come off a 0-2 defeat against Sri Lanka. India currently tops the

World Test Championship standings, while New Zealand is in sixth place.

**MANIK/NET/0426**

**SHUKLA MP-I**

**17.10.2024**

**PM - ABHIDHAMMA DIVAS**

Prime Minister Narendra Modi will attend the celebrations of Abhidhamma Divas and recognition of Pali as a classical language in New Delhi today. The International Buddhist Confederation in association with the Culture Ministry is observing the International Abhidhamma Divas. The Prime Minister will share his insights on the significance of Abhidhamma Divas, the importance of the Pali language and the government's ongoing efforts to preserve and promote the rich heritage of Buddha Dhamma. A special address will be delivered by Culture and Tourism Minister Gajendra Singh Shekhawat. Parliamentary Affairs and Minority Affairs Minister Kiren Rijiju will also be present.

The recent recognition of Pali as a classical language, along with four other languages, enhances the significance of this year's Abhidhamma Divas celebrations as Buddha's teachings on Abhidhamma are originally available in Pali language. Abhidhamma Divas commemorates the descent of Lord Buddha from the celestial realm of the thirty-three divine beings to Sankassiya, known today as Sankisa Basantapur in the Farrukhabad district of Uttar Pradesh. The significance of this location is underscored by the presence of the Asokan Elephant Pillar, an enduring marker of this historic event.

**CB/Suparna/0422**

**SHUKLA :: ANJALI MP-II 17.10.2024**

**PRESIDENT VISIT**

President Droupadi Murmu held bilateral meeting with her Mauritanian counterpart Mohammed Ould Ghazouani yesterday. President Murmu also participated in the delegation level talks. Four MoUs were signed between the two countries to strengthen the bilateral ties. A report from our correspondent:

**[V/C - MAYUSHA]**

***An agreement for consultation between the Ministry of External Affairs, India and Ministry of Foreign Affairs, Mauritania was signed for promoting bilateral relations in various fields of common interests for strengthening international peace and security. The second MoU was between training institutes of Foreign relations of both countries for***

***facilitating cooperation and the third MoU signed was on exemption of visa requirements for diplomatic and official passport holders. The fourth MoU was on the Cultural exchange programs between the two countries from 2024 to 2028.President Droupadi Murmu also attended a community event where she interacted with Indian diaspora in Mauritania. Later in the evening President departed for Malawi for the final leg of the three nation visit. Mayusha for Akashvani News from Nouakchott, Mauritania.***

President Murmu will be on a 3-day visit to Malawi from today till 19th of this month. She is scheduled to have bilateral meetings with the leadership of Malawi and also to meet the Indian diaspora.

**MAYUSHA/MAURITANIA/MAIL/0405**

**SHUKLA MP-I**
**17.10.2024**
**NDA CMs CONCLAVE**

Prime Minister Narendra Modi will chair a half-day conclave of Chief Ministers of the National Democratic Alliance (NDA) and their deputies in Chandigarh today.

BJP President JP Nadda, Defence Minister Rajnath Singh, and Home Minister Amit Shah will also attend the meeting. According to a BJP statement, the proceedings will begin immediately after the swearing-in ceremony of Nayab Singh Saini as Chief Minister of Haryana.

The meeting will follow a structured agenda, focusing on national development issues. It will also include discussions on the observance of the Samvidhan Ka Amrut Mahotsav. The BJP currently has 13 Chief Ministers and 16 Deputy Chief Ministers, while the Chief Ministers of Maharashtra, Andhra Pradesh, Bihar, Sikkim, Nagaland, and Meghalaya are from its allies.

**CB/Anand/0345**

**PKM::RZ EP-I 16.10.2024**
**VP- MEGHALAYA VISIT**

Vice President Jagdeep Dhankhar laid the foundation stone of the Meghalaya Skill and Innovation Hub in Shillong today. Mr. Dhankhar is on a two-day visit to Assam and Meghalaya. On this occasion, the Vice President said that skills and innovation are not discovered or invented but represent the best use of a person's talent in a particular field, which significantly enhances human resources. He shared information about the establishment of the Ministry of Skill Development and Entrepreneurship, as

well as the allocation of 60,000 crore Rupees for internships benefiting 5 lakh youths over five years.

Mr. Dhankhar stressed that villages and semi-urban areas should become centers for skill development. He acknowledged the Northeast's vital role in the nation's unity, economic progress, and cultural advancement. Highlighting the region's importance, Mr. Dhankhar praised the Look East and Act East policies, which have led to unprecedented growth in communication, connectivity, and airport development in the region.

**<><><><>**

**PARITOSH DIXIT/ SHILLONG/ MAIL/ 2040**

**PKM::RZ EP-I 16.10.2024**

**MAHA-EVM-VVPAT**

EVM-VVPAT machines will be used for the assembly constituency elections in Maharashtra. 2,26,624 Ballot Units (BUs), 1,26,911 Control Units (CUs), and 1,37,118 VVPATs will be deployed across the state. According to the Election Commission of India (ECI), the First Level Checking (FLC) of all these machines has been completed.

The ECI also stated that control rooms have been set up at both the state and district levels to monitor and manage election expenses throughout the Model Code of Conduct period. Additionally, the ECI clarified that if any campaign materials are purchased before nomination and used after filing, those expenses will be included in the total election expenditure. Each candidate in the Maharashtra Assembly election is limited to an expenditure of Rs 40 lakh.

**<><><><>**

**PRARTHANA C, SHAILAJA TIWALE/ MUMBAI/ MAIL/ 20250**